

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 7 • పేజీలు : 8 • ఆదివారం 6 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## అమ్మవారి కృపకు పాత్రులు కావాలి

◆ మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
◆ మాతా జగదంబ ఆలయంలో ప్రత్యేక పూజలు
◆ గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించిన మోదీ
◆ సంస్కృతి సంప్రదాయాల్లో ఉత్సాహంగా పాల్గొన్న మోదీ
◆ అమ్మవారి నామస్మరణలో తరించిన అమ్మవారి భక్తులు



ముంబై,అక్టోబరు 5 : ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక

మిగతా 7లో





## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి..

- తిరుమలలో వీఐపి సంస్కృతి తగ్గాలి.. - వీఐపిల కోసం అనవసర హడావిడి చేయరాదు
- తిరుమల పవిత్రత పెంచి..నమ్మకం కలిగించాలి - ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలి
- భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు చేయాలి - కొండల్లో అటవీప్రాంత విస్తీరణం పెరిగేలా చేయండి - భక్తుల ఫిర్యాదులు, అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి - తిరుమలలో కేంద్రీకృత వకుళమాత వంటశాలను ప్రారంభం - తిరుమల అధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

తిరుమల,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక): తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు. తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి

మిగతా 7లో

## 4వ రోజు



శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు



7

## మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

ఇప్పటికే వరుస ఎన్‌కౌంటర్లలో 171 మంది హతం

## ఏ కారణమైనా రాజీనామా చేయను



బెంగళూరు,అక్టోబరు 5 : ముడా స్కాం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యని తన పదవికి రాజీనామా చేయమని బిజెపి, జెడిఎస్ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఏ కారణం చేతనైనా తాను సిఎం పదవికి రాజీనామా చేయనని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. శనివారం ఆయన రారుచూర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా)

మిగతా 7లో

## జగన్ వ్యాఖ్యలు దారుణం

- మండిపడ్డ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



అమరావతి,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు సీబీఐ పర్యవేక్షణలో సిట్

మిగతా 7లో

## వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

ఓపిక నశించింది..ఇదే చివరి ఛాన్స్ : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ,అక్టోబరు 5 : రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ

మిగతా 7లో

## ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

- దాదాపు 61 శాతం పోలింగ్ నమోదు - 90 స్థానాల్లో 1,031 మంది పోటీ



చండీగఢ్,అక్టోబర్ 5 : హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. రాష్ట్రం లోని మొత్తం 90 స్థానాల్లో 1,031 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. శనివారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ పక్రియ ప్రారంభమైంది. సాయంత్రం

మిగతా 7లో

## అసత్య ప్రచారాలు మానుకోండి



◆ ఉచిత ఇసుకపై అసత్య ప్రచారం..
◆ కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక): ఉచిత ఇసుకపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై

మిగతా 7లో

## మూసీ బాధితులకు పూర్తి అండ



హైదరాబాద్,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక): మూసీ నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

మిగతా 7లో

◆ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం..
◆ రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు
◆ రెండు లక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే..2 లక్షలు చెల్లిస్తాం..
◆ పేదల కోసం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం..
◆ మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తాం..
◆ హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలి
◆ కాకా జయంతి సభలో సిఎం రేవంత్‌రెడ్డి

## జగన్ తీరు మారిందా?

◆ పార్టీ ప్రక్షాళన దిశగా అడుగులేస్తున్న వైసీపీ అధినేత జగన్..
◆ క్యాడర్‌లో జోష్ నింపేలా వ్యూహాలు
◆ భవిష్యత్ మనదే అంటూ కేడర్లో భరోసా నింపే ప్రయత్నం



అమరావతి,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక): కీలక నేతలు రాజీనామాలు చేస్తున్న వేళ.. ఫ్యానుని స్పీడ్ గా తిప్పేందుకు వైసిపి

మిగతా 7లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



◆ రానున్న 4 రోజుల పాటు ఏపిలో భారీ వర్షాలు..
◆ తెలంగాణలో 3 రోజుల పాటు వర్షాలు..
◆ తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
◆ తెలుగు రాష్ట్రాలకు తెలిపిన భారత వాతావరణ శాఖ

అమరావతి,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఏపీ, తెలంగాణపై ఉండనుం దని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 4 రోజుల పాటు ఏపీలోని రాయ లసీమలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.పలు

మిగతా 7లో



## పెరగనున్న సిమెంట్ ధరలు

◆ 2024-25 సంవత్సరంలో 5 శాతం పెరిగిన సిమెంట్ డిమాండ్
◆ వార్షిక ప్రాతిపదికన 5-6 శాతం తగ్గిన సిమెంట్ డిమాండ్
◆ 3,4 త్రైమాసికాల్లో సిమెంట్ ఉత్పత్తుల ధరలు పెంపు

అమరావతి,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక): 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సిమెంట్ డిమాండ్ 5 శాతం పెరుగుతుందని

మిగతా 7లో

## ఏపిలో ఆపరేషన్ బుడమేరు..





◆ వైసిపి నాయకుల దెబ్బకే అలా జరిగింది..
◆ గతంలో అనేక అక్రమాలకు గురైన బుడమేరు
◆ ఆపరేషన్ బుడమేరును అన్ని జిల్లాలలో అమలు..
◆ ఈలాంటి సంఘటనలు రాష్ట్రంలో జరగకుండా చర్యలు
◆ మాజీ సిఎం జగన్‌పై మండిపడ్డ మంత్రి నారాయణ

అమరావతి,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక): గత వైసీపీ ప్రభుత్వంలో బుడమేరు అనేక అక్రమాలకు గురి కావడం వలనే విజయవాడ వరద ముంపుకు గురైందని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు బుడమేరును

మిగతా 7లో






# చిన్నశేష వాహనంపై మురళీ కృష్ణుడు

**తిరుమల, అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై మురళీ కృష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది.

**చిన్నశేష వాహనం- కుటుంబ శ్రేయస్సు**

చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయాను సారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.






# శ్రీవారి హంస వాహన సేవలో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

**తిరుమల, అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన శనివారం రాత్రి హంస వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. ఐదు రాష్ట్రాలకు చెందిన కళాకారులు 18 కళాబృందాలు 511 మంది కళాకారులు ప్రదర్శనలిచ్చారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులచే భరతనాట్యం, మహారాష్ట్రకు చెందిన గీతా బృందం కథక్ నృత్యం ప్రదర్శించారు. కర్నాటకకు చెందిన డాక్టర్ రక్షాకార్తిక్ దీప నృత్యం కనువిందు చేసింది. పంజాబ్ రాష్ట్రానికి చెందిన అజయ్ బృందం తప్ప నృత్యంతోను, బెంగళూరుకు చెందిన సుజేంద్ర బాబు బృందం దశావతారం రూపకంతోను అలరించారు.

మహారాష్ట్రకు చెందిన నరేంద్ర బృం దం బంగ్రా నృత్యంతోను, హైదరాబాద్ కు చెందిన అర్చన బృందం పద్మావతీ పరిణయంతోను, బెంగళూరు చెందిన అనన్య బృందం కాళింగమర్ధనం రూప కంతోను, బెంగళూరుకు చెందిన తరుణారెడ్డి బృందం మయూర నృత్యంతోను, కర్నాటకకు చెందిన విజయలక్ష్మి బృందం కురవంజి నృత్యం తోను, కర్నాటకకు చెందిన మహేష్ కూమార్ డొల్లుకునిత కళా విన్యాసంతోను, రాజస్థాన్‌కు చెందిన రామ్ బృందం నౌత్ర కళా విన్యాసంతోను, తమిళనాడుకు చెందిన ధరణి కశ్యప్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతోను, తిరుపతి పట్టణానికి చెందిన డాక్టర్ మురళీ కృష్ణ బృందం మోహినియాట్టంతోను, తూర్పు గోదావరి, హైదరాబాద్, తిరుపతికి చెందిన వీరవేణి, శివలక్ష్మీ, తులసీపద్మ, బృందాలు కోలాటాలతో అలరించారు.















బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలపై

# టీటీడీ ఈవో సమీక్ష



**తిరుమల, అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక) ;** తిరుమలలోని రంభగీచా - 1 ఎదురుగా ఉన్న బ్రహ్మోత్సవం సెల్‌లో టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేసినందుకు అధికారులను అభినందిస్తూ, యాత్రికులకు సేవలను మెరుగుపరచడంలో అన్ని శాఖల అధిపతులు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు.ప్రతి కార్యక్రమానికి చెక్‌లిస్ట్ ఉండాలని మరియు యాత్రికుల నుండి సరైన అభిప్రాయ సేకరణ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు.అనంతరం ఆయన ఎనిమిది మంది సెక్టోరల్ అధికారుల నుండి అభిప్రాయాన్ని స్వీకరించారు. అధికారులందరూ సమన్వయంతో భక్తులకు సేవలు అందించాలని ఆదేశించారు.తినుబండారాల ధరలు, పరిశుభ్రత, ట్యాక్సీల ద్వారా వసూలు చేస్తున్న ధరలను అప్పుడప్పుడు తనిఖీ చేయాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జేఈఓలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్‌వో శ్రీ శ్రీధర్, సిఈ శ్రీ సత్యనారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







## గొడుగుల ఊరేగింపులో భక్తులు కానుకలు ఇవ్వకండి : టీటీడీ

**తిరుమల, అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక) ;** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ నాడు అలంకరించేందుకు చెన్నై నుంచి తిరుమలకు చేరుకునే గొడుగుల ఊరేగింపులో భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.భక్తులు అందించే కానుకలు టీటీడీకి చేరవని, కానుకలతో టీటీడీకి ఎలాంటి సంబంధమూ లేదని తెలియజేస్తోంది.తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమలకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గొడుగులు అక్టోబరు 7న తిరుమలకు చేరుకుంటాయి.













































# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానలు పడతాయని వెల్లడించింది. అటు తెలంగాణలోనూ రానున్న 4 రోజుల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది.రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.శుక్రవారం పశ్చిమ - మధ్య దక్షిణ బంగాళాఖాతం వద్ద సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో ఏర్పడిన ఆవర్తనం.. ఇవాళ పశ్చిమ - మధ్య బంగాళాఖాతంలో ఆంధ్ర ప్రదేశ్ తీరానికి చేరువగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. నుంచి 4.5 కి.మీ మధ్యలో కొనసాగుతున్నట్లు వెల్లడించింది. ఈ ప్రభావంతో తెలంగాణలోకి పశ్చిమ, వాయువ్య దిశ నుంచి గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.ఆవర్తన ప్రభావంతో శనివారం.. జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు సైతం జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

# పెరగనున్న సిమెంట్ ధరలు

(మొదటిపేజీ తరువాయి)

రాబోయే నెలల్లో కంపెనీలు మరికొన్ని సార్లు సిమెంట్ ధరలను పెంచే అవకాశముందని సిఈఎన్ టిఆర్ యూఎమ్ నివేదిక తెలిపింది.సాధారణ ఎన్నికల తర్వాత ప్రభుత్వ వ్యయం ఆలస్యం కావడం, రుతుపవనాల ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం అధికంగా ఉండడం, దీనివల్ల దేశంలోని అనేక ప్రాంతాల్లో వరదలు రావడంతో పాటు అనేక అంశాలు డిమాండ్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేశాయి.వార్షిక ప్రాతిపదికన సిమెంట్ డిమాండ్ 5-6 శాతం తగ్గింది. అయితే, ఇటీవల సిమెంట్ కంపెనీల సామర్థ్య విస్తరణతో, ఈ నివేదిక 2.70 శాతం వృద్ధిని అంచనా వేసింది. దక్షిణ భారతదేశంలో డిమాండ్‌లో ఏకీకరణ, ఉత్తర భారతంలో అధిక వినియోగం వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరం 3,4 త్రైమాసికాల్లో సిమెంట్ ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని నివేదిక పేర్కొంది. డిమాండ్ పునరుద్ధరణ, ధరల పెంపుతో సిమెంట్ కంపెనీలు మిగిలిన అర్ధ సంవత్సరం మెరుగైన ఆదాయ వృద్ధి చూపుతాయని సిఈఎన్‌టిఆర్‌యూఎమ్ నివేదిక తెలిపింది.

# ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

5 గంటల నాటికి దాదాపు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం ఓటింగ్ నమోదైంది. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా.. హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే.. దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతోపాటు కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జాట్‌లు, ఎస్సీల మద్దతుతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా నేతృత్వంలోని హస్తం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్ డబుల్ పతకాలు సాధించిన స్టార్ షూటర్ మను బాకర్, హరియాణా ముఖ్యమంత్రి, భాజపా అభ్యర్థి నాయబ్ సింగ్ సైనీ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, కృషన్ పాల్ గుర్జార్, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుశ్యంత్ చౌటాలా, భారత సంపన్న మహిళ, స్వతంత్ర అభ్యర్థి సావిత్రి జిందాల్ తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోండి

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కఠిన చర్యలకు వెనుకాడవద్దని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని మీనాను ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా ఉచిత ఇసుకపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తేలా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఈ తరహా వ్యవహారాల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తున్న ఇసుక విధానంపై జిల్లా స్థాయిలో నిజానిజాలు వెలికితీసి, బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని గనులశాఖ ముఖ్యకార్యదర్శికి సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

# వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది.''ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది'' అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమో టోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చే యగా.. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# జగన్ వ్యాఖ్యలు దారుణం

(మొదటిపేజీ తరువాయి)

వేయడంపై జగన్ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి మండిపడ్డారు. శనివారం రేణిగుంట ఎయిర్‌పోర్టులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిట్ అంటే ఎందుకంత భయమని జగన్‌ను ప్రశ్నించారు. సుప్రీం ఆదేశాలను జగన్మోహన్ రెడ్డి స్వాగతిస్తారని భావించామని.. కానీ సిట్ లేదు గిట్ లేదని పలుచన చేయడం ఎంతవరకు సంస్కారమని నిలదీశారు. విచారణలో వాస్తవాలు నిగ్గు తేలుతాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కాగా... తిరుపతి నుంచి ఢిల్లీకి ఇండిగో విమానాన్ని శనివారం కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. గతంలో దేశంలో 75 విమానాశ్రయాలు ఉండేవని.. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక 156కు పెంచారన్నారు. త్వరలో నెల్లూరు, ఒంగోలు, పుట్టపర్తిలలో స్థలాన్ని పరిశీలించి నూతన ఎయిర్ పోర్ట్‌లకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు పనిచేస్తానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. తిరుమల లడ్డూ వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై జగన్ నిన్న(శుక్రవారం) మీడియాతో మాట్లాడిన విషయం తెలిసిందే. తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం అయిందనేది అబద్ధం. ఈ విషయం చెప్పడానికి సిట్టూ అవసరం లేదు.. బిట్టూ అవసరం లేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును సుప్రీంకోర్టు ఆక్షేపించింది. ఆయన వేసిన సిట్‌ను రద్దు చేసింది. లడ్డూ వ్యవహారంలో అసలేం జరగలేదని కంటికి క్లియర్‌గా కనిపిస్తోంది. అయినా, ఏదో జరిగిందని వీళ్లంద రూ ఏదో చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఏమీ జరగలేద ని మేం చెబుతున్నాం. దానికి ఆధారాలూ చూపిస్తున్నాం. అయినా, ఎవరైనా వచ్చి కొత్తగా ఇంకా ఏమి చేస్తారు.రాజకీయ స్వార్థం కోసం వీళ్లు(సిట్ అధికారు లు) ఒక తప్పుడు రిపోర్టు తయారుచేసి, ప్రచారంలో పెడితే వెంకటేశ్వర స్వామికి కోపం వస్తుంది. స్వామికి కోపం వస్తే మామూలుగా ఉండదు. అయితే, ఆయన తన కోపాన్ని చంద్రబాబు, కూటమి నేతలు, ఆయనను సమర్థిస్తూ మాట్లాడేవారిపైనా, అబద్దాలను రెక్కలు కట్టుకుని ప్రచారం చేస్తున్నవారిపైనా మాత్రమే చూపాలని జగన్ పేర్కొన్నారు.

# ఏ కారణమైనా రాజీనామా చేయను

(మొదటిపేజీ తరువాయి)

కుంభకోణానికి సంబంధించి వచ్చిన తప్పుడు ఆరోపణలకు మేము సమాధానాలు ఇస్తాము. వాస్తవాలను మేము ప్రజలముందుంచుతాము. నేను ఆ పార్టీలకు భయపడను. ఎందుకంటే నేను తప్పు చేయలేదు. నేనేమైనా తప్పు చేస్తే భయపడాలి. నేను తప్పు చేశానని ఎవరైనా చెప్పారా? ఒకవేళ తప్పుడు ఆరోపణలు వస్తే ఎవరైనా రాజీనామా చేస్తారా?' అని ప్రశ్నించారు.కాగా, సొంత పార్టీ నేతలే తనని పదవి నుంచి దింపేయాలని చూస్తున్నారని వస్తున్న వ్యాఖ్యలపై సిద్ధరామయ్య మండిపడ్డారు. అలాంటి వార్తలన్నీ ఊహగా నాలేనని తోసిపుచ్చారు.

# కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

**ముంబై,అక్టోబర్ 6 :** ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు- నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్-మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని.. ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది.

# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)





ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సూచించారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సీఎం... దేశ విదేశాల నుంచి వచ్చేవారు హ్యాపీగా వెళ్లేలా చూడాలన్నారు. దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడు కొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు.ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వర స్వామికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో అన్నదానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిత్యం మూడు లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని వివరించారు. తిరుమల గిరుల్లో గోవింద నామాలే వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతిలో ప్రశాతంతకు భంగం కలగకూడదు తేల్చి చెప్పారు. భక్తుల మనోభావాలకు సంబంధించి ఏ విషయంలోనూ రాజీ పడొద్దని కుండబద్దలు కొట్టారు. తిరుమలలో అందిస్తోన్న సేవలపై భక్తుల నుంచి స్పందన గురించి అధికారులను సీఎం చంద్రబాబు అడిగారు. తిరుమల వచ్చిన ప్రతి భక్తుడి అనుభవాల గురించి అభిప్రాయం చెప్పే అవకాశం కల్పించాలని సూచించారు. భక్తుల సలహాలు, సూచనలతో మరింత మెరుగ్గా సేవలు అందించొచ్చని పేర్కొన్నారు. ఒక్క తిరుమలలోనే కాక మిగతా ఆలయాల్లో కూడా భక్తుల అభిప్రాయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి సూచించారు. తిరుమల లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు అంటున్నారు. ఇది ఇలానే కొనసాగాలి, సేవలు మరింత మెరుగుపడాలని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని కోరారు. ఉత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలి. నీటి కోసం ముందస్తు ప్రణాళిక చాలా అవసరం. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలి. అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే ఐదేళ్లకు ప్రణాళికతో పనిచేయాలి. బయోడైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల ఏంటని అధికారులను సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అమ్మవారి కృపకు పాత్రులు కావాలి..

(మొదటిపేజీ తరువాయి)



ఢోల్‌ను వాయించారు. స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు. భక్తులందరూ జయ జయధ్వానాలు చేస్తూ అమ్మవారి నామస్మరణలో తరించారు. ఈ సంద ర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజ లు ఈ పండుగ సందర్భంగా అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం మోదీ.. సంత్ సేవాలాల్ మహరాజ్, సంత్ రామారావ్ మహరాజ్ సమాధులను సందర్శించి నివాళులు అర్పిం చారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనులు సంస్కృతి, కళా రూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రోజు ఉదయం నాదేం డ్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని హెలికాప్టర్ ద్వారా వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ మందిరాన్ని చేరుకున్నారు. తదుపరి ఆయన థానే, పూణెల్లో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ప్రారం భిస్తారు. అనంతరం, 18వ విడత పీఎమ్ - కిసాన్ సమ్మాన్ నిధులను స్థానిక రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ విడతలో మొత్తం రూ.20 వేల కోట్ల నిధులను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. దీంతో, ఈ పథకంలో రైతులకు మొత్తం రూ. 3.45 లక్షల కోట్ల నిధులు బదిలీ చేసినట్టు అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

**న్యూఢిల్లీ,అక్టోబరు 5 :** దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహ ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాద్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది.

# ఎపిలో ఆపరేషన్ బుడమేరు..

(మొదటిపేజీ తరువాయి)

ఇష్టం వచ్చినట్లు ఆక్రమించినా అప్పటి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని, అందుకే విజయవాడ అతలాకుతలం అయ్యిందని, వైసీపీతో రాష్ట్రం కూడా నాశనం అయ్యిందని మంత్రి నారాయణ ఆరోపించారు.బుడమేరును ఇష్టం వచ్చినట్లు కబ్జా చేయడం వలనే విజయవాడ వరద ముంపుకు గురైందని మంత్రి నారాయణ ఆరోపించారు. శనివారం నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాలలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో పారుతున్న కాలువలను మంత్రి నారాయణ పరిశీలించారు. ఇదే సందర్భంలో మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆపరేషన్ బుడమేరును రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అమలు చేస్తామని మంత్రి నారాయణ అన్నారు.సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలో కూడా పలు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. 2015లో నెల్లూరులో వరదలు రావడంతో పలు ప్రాంతాలు మునిగిపోయాయని మంత్రి నారాయణ గుర్తు చేశారు. ప్రస్తుతం నెల్లూరు నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చెయ్యడం కోసం సమూలంగా మార్పులు చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. బుడమేరు వాగు ఉప్పెనతో విజయవాడ నగరం అతలాకుతలం అయ్యిందని, లక్షలాదిమంది స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి నారాయణ విచారం వ్యక్తం చేశారు.అలాంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని, అందులో భాగంగానే నెల్లూరు నగరాన్ని సమూలంగా మార్పులు చేసి అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ఆ నగర ప్రజలకు హామీ ఇచ్చారు. ఇప్పటికే ప్రత్యేక కమిటీతో నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాలను అధికారులు పరిశీలిస్తున్నారని, పది రోజుల్లో ఆ అధికారులు నివేదిక ఇస్తారని మంత్రి నారాయణ అన్నారు.ఆ తర్వాత నెల్లూరు నగరంలోని కాలువలు అభివృద్ధి చేస్తామని, పలుచోట్ల మరమ్మత్తులు చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. కాలువల పనులు జరిగే సమయంలో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూస్తామని, అందుకు తగ్గట్లుగా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ వివరించారు.

# జగన్ తీరు మారిందా?

(మొదటిపేజీ తరువాయి)

అధినేత జగన్ కీలక మార్పులు చేస్తున్నారు.. భవిష్యత్ మనదే అంటూ కేడర్లో భరోసా నింపే ప్రయత్నం చేస్తున్నారు.. తప్పులను సమీక్షించుకొని పార్టీ ప్రక్షాళనకు నడుం బిగిస్తున్నారు.. అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తూనే కొందరు కీలక నేతలకు బాధ్యతలు అప్పగిస్తున్నారు.. పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న వారికి.. ప్రాధాన్యత ఇస్తున్నారు.. వరుస సమీక్షలు నిర్వహిస్తూ కేడర్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు..సంక్షేమ పథకాలు మళ్లీ అధికారంలోకి తీసుకొస్తాయని భావించిన జగన్ లెక్క తప్పింది.. వై నాట్ 175 అన్న వైసీపీకి 11 సీట్లు దక్కాయి.. నిన్న మొన్నటి దాకా ఓటమి షాక్ లో ఉన్న పార్టీ నాయకత్వం.. ఇప్పుడు పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టింది.. ముఖ్య నేతలు కూడా పార్టీకి గుడ్ బై చెబుతూ ఉండడంతో స్వయంగా జగన్మోహన్ రెడ్డి రంగంలోకి దిగారు.. నష్ట నివారణ చర్యలు తీసుకుంటూనే.. పార్టీ ప్రక్షాళన పై ఆయన దృష్టి పెట్టారు.. క్యాడర్ లో కొత్త ఉత్తేజాన్ని నింపే ప్రయ త్నం చేస్తున్నారు.. ఎన్నికల ఫలితాలపై జిల్లాల వారీగా అంతర్గత సమీక్షలు నిర్వహిస్తూ.. నూతన నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తున్నారు.. జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూనే.. నియోజకవర్గాల వారీగా ఇన్చార్జిల నియామకాన్ని చేపడుతున్నారు.. పార్టీకి గుడ్ బై చెప్పి అధికార పార్టీలో చేరుతున్న వారికి ప్రత్యామ్నాయంగా నేతలను తయారు చేస్తున్నారు. .గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి.. ఎంపీటీసీలు జడ్పీటిసి లతో పాటు ముఖ్య నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు.. ఇప్పటిదాకా జిల్లా నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్న జగన్.. పనిలో పనిగా అనుబంధ సంఘాలను సైతం యాక్టివ్ చేస్తున్నారు.. వారి ద్వారా పార్టీ కార్యక్రమాల్ని జనాల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలో ఏర్పడిన నిస్తేజానికి చెక్ పెట్టేలా జగన్ వ్యూహాల రచిస్తున్నారు.. పార్టీలో ఉండే ప్రతి ఒక్కరికి పెద్దపీట వేస్తూనే.. పోరాటాలకు సిద్ధం కావాలనే సంకేతాలను పంపుతున్నారు.. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని జిల్లాలకు సంబంధించిన ముఖ్య నేతల సూచనలు సలహాలను జగన్ తీసుకుం టున్నారట.. వారి సూచనలు సలహాలపై ఆయన ఓ నిర్ణయం తీసుకొని దాన్ని అమలు చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.. ఎన్నికల సమయంలో పార్టీలోకి వచ్చిన వారికి.. కీలక బాధ్యతలు అప్పగించాలని ఆయన భావిస్తున్నారట.. క్యాడర్ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని వారి అభిప్రాయాలకు అనుగుణంగా జిల్లాలకు అధ్యక్షులు నియమిస్తున్నారు. మొత్తంగా పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

# మూసీ బాధితులకు పూర్తి అండ

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాథలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణమాఫీ కాని వారు కలెక్టరేట్ల్ ఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రభుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు.










దసరా ఉత్సవాల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై వైభవంగా మూడో రోజు...
అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గమ్మ..

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

## ఆర్టీసీ చైర్మన్‌గా పదవి భాద్యతలు చేపట్టిన కొనకళ్ల



**విజయవాడ,అక్టోబర్ 5 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ (ఆర్టీసీ) చైర్మన్‌గా కొనకళ్ల నారాయణ, శనివారం విజయవాడ లోని ఎన్టీఆర్ పరిపాలన భవనం, ఆర్టీసీ కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో పదవి భాద్యతలు స్వీకరించారు. నూతనంగా నియమితులైన నారాయణను మంత్రి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు సిబ్బంది ఆర్టీసి కార్మికులు చైర్మన్‌కి అభినందనలు తెలిపారు.

## మాగుంట కుటుంబ సభ్యులను పరామర్శ



**మాగుంట కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ, మాజీ శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణ**

**ఒంగోలు,అక్టోబరు 5 (ఆంధ్రపత్రిక):** కీ.శే లు శ్రీమతి పార్వతమ్మ గారి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన కారణంగా నెల్లూరులోని వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులని పరామర్శించి పార్వతమ్మ గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ, మాజీ శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీ రెడ్డి ,బిజెపి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ రెడ్డి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మరియు తదితర నాయకులు.అనంతరం మాగుంట కుటుంబ సభ్యులైన మాగుంట గీతలతా రెడ్డి, మాగుంట మమతమ్మ, మాగుంట నిఖిల్ రెడ్డి, మాగుంట సుబ్బరామ రెడ్డి, మాగుంట సుమాలిని రెడ్డి గార్లతో ముచ్చట్టించినారు.




## చిన్నశేష వాహనంపై మురళీ కృష్ణుడు



**తిరుమల,అక్టోబర్ 5 (ఆంధ్రపత్రిక):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై మురళీ కృష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది. చిన్నశేష వాహనం- కుటుంబ శ్రేయస్సు చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## గొడుగుల ఊరేగింపులో కానుకలు ఇవ్వరాదు: టిటిడి

**తిరుమల,అక్టోబర్ 5 (ఆంధ్రపత్రిక):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు అలంకరించేందుకు చెన్నై నుంచి తిరుమలకు చేరుకునే గొడుగుల ఊరేగింపులో భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. భక్తులు అందించే కానుకలు టీటీడీకి చేరవని, కానుకలతో టీటీడీకి ఎలాంటి సంబంధమూ లేదని తెలియజేస్తోంది. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమల కు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గొడుగులు అక్టోబరు 7న తిరుమలకు చేరుకుంటాయి.



○ హంస వాహనంలో వీణాధారి మలయప్ప...
○ బ్రహ్మరథం వెంట సాగిన గజాలు, అశ్వలు, వృషభలు, కళాకారుల కళాబృందాలు..





○ నేత్రపర్వంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు. ○ సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం ○ వేద మంత్రోచ్ఛారణ మధ్య స్నపన తిరుమంజనం
○ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిలకలతో చేసిన మాలలు, కిరీటాలు..







Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com